తిరుపతి - చిత్తూరు

సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీ

సూళ్లూరుపేట, జనవరి 6 ప్రభాతవార్త

జనవరి 10,11 తేదీల్లో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పురస్కరించుకుని తిరుపతి జిల్లా విద్యాశాఖ డిఇఓ కెవిఎన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో విద్యార్థులతో ఫెస్టివల్‌కు ఆహ్వానం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు. ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా పులికాట్, నేలపట్టు, ఇరకం దీవి, భీమునివారిపాలెం రేవు, వరదయ్యపాలెం మండలం ఉబ్బలమడుగులో సందర్శనకు ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ర్యాలీలో ట్రైనీ కలెక్టర్ రఘువంశి, జిల్లా అటవీ సంరక్షణ అధికారి సెల్వం, పర్యాటక శాఖ అధికారి రమణ ప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, పచ్చా మాధవనాయుడు, తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, మేడా సాయి నారాయణ, ఆలీభాయ్, సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో మారిషస్ అధ్యక్షుడు గోకుల్

తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవారి దర్శనానికి మారిషస్ దేశ అధ్యక్షుడు ధరమ్‌బీర్‌గోకుల్ దంపతులు మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి విశ్రాంతి గృహంవద్ద ఆయనకు టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఈఓ భాస్కర్, ఓఎస్‌డి సత్రానాయక్ పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అంతకుముందు తిరుచానూరు పద్మావతి అమ్మవారిని గోకుల్ దంపతులు దర్శించుకున్నారు. జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు భద్రత ఏర్పాట్లు చేశారు.

హైకోర్టు ఆదేశాలతో... మళ్ళీ ఏం జరగనుందో!?

-పరకామణి కేసులో పరిణామాలేంటో!? -లబ్ధి యవ్వారం ఎందరి మెడకో !?

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

2023 ఏప్రిల్‌లో జరిగిన పరకామణిలో చోరీ కేసు ఘటనలో ఇప్పుడు తాజాగా పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే పరిస్థితి వచ్చింది. ఈ కేసులో క్షేత్రస్థాయిలో దర్యాప్తు, విచారణ చేపట్టిన సిఐడి అధికారులు ఇచ్చిన నివేదికలతో రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం మంగళవారం ఈ కేసుతో సంబంధం ఉన్న అప్పటి పోలీస్ అధికారులపైక్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తును మరింత వేగంగా ముందుకు తీసుకెళ్ళాలని సిఐడి, ఏసిబి అధికారుల బృందాన్ని ఆదేశించింది. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల్లో కానుక లుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీ నోట్లు,నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023 ఏప్రిల్‌లో జరిగిన చోరీ ఉదంతం ఇంకా ఎవరి మెడకు చుట్టుకోనుందనేది ఆందోళన సర్వత్రా చర్చ మొదలైంది. ఈ వ్యవహారంపై తాజాగా హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలతో పోలీస్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదైతే తదపరి ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనున్నాయనేది ఊహించలేరు. కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన తొలినుండి అటు టిటిడి విజిలెన్స్,గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి కేసును లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు. అప్పటి సివిఎస్ఒ కూడా విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం చోరీని కనుగొని పై అధికారులకు సమాచారం ఇవ్వడం, ఆ పై పోలీసులకు అప్పగించడం వరకే తమ బాధ్యత ఉంటుందనే కీలక వాదనలు వినిపించారు. ఇప్పుడు మళ్ళీ పరకామణి చోరీ కేసులో చోరీ జరిగిన విషయం, ఆ తరువాత కేసులో అరెస్ట్ గాకుండా చేయడం, చివరకు కేసును లోక్‌అదాలత్‌లో రాజీచేసుకోవడం వంటి బాగోతం వెనుక కీలక సూత్రధారులను సిఐడి గుర్తించింది. దాదాపు వందకోట్లరూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వరస్వామికి విరాళంగా అందించామని బోర్డులో తీర్మానం చేయడం వంటివి సిఐడి అధికారులు వివరాలు రాబట్టి హైకోర్టుకు నివేదించారు. నిందితుడు రవికుమార్‌ను విచారణ చేసి కీలక సమాచారం సేకరించారు. ఈ నేపథ్యంలో తిరుమలలో అప్పట్లో పనిచేసిన మాజీ పోలీసు అధికారులను కూడా విచారణ చేసిన సిఐడి సమగ్రంగా నివేదికలు పరిశీలించిన తరువాత క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించడం సర్వత్రా సంచనం కలిగిస్తోంది. పరకామణి కుంభకోణంపై తొలినుండి వివాదమే రగులుతున్నా గత వైసిపి ప్రభుత్వంలో, టిటిడి బోర్డులో పెద్దల అండతో ఏమీ పట్టించుకోలేదనేది ప్రధాన ఆరోపణలు. నిజంగా దేవుని సొమ్ము కాజేసిన రవికుమార్‌కు చట్టప్రకారం శిక్షించాల్సిన పోలీసులు వత్తాసు పలికిన టిటిడి వర్గాలు, అధికారులపై వేటు తప్పదనేది గతంలోనే పేర్కొంది. ఈ ఉదంతంలో పలురకాలుగా విభిన్న వాదనలు వినిపించిన ప్రముఖులు వారి పాత్ర తేల్చేందుకు సిఐడి ,ఏసిబి అధికారులను విచారణ సాగించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాల తరువాత ఎంతవరకు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో కాలమే నిర్ణయించనుంది.

స్వర్ణరథంపై

అలరించిన వరసిద్ధుడు

కాణిపాకం, జనవరి 6 ప్రభాతవార్త:
కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో మంగళవారం రాత్రి సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధుడు సర్వాలంకృతుడై స్వర్ణరథంపై అధిరోహించి ఆలయ మాడావీధుల్లో విహరిస్తూ భక్తులను దర్శనమిచ్చారు. ప్రతి నెలా పౌర్ణమి అనంతరం సంకటహర చతుర్థి రోజున రాత్రి స్వామివారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు సంకటహర చతుర్థి వ్రతంను రెండు ధఫాలుగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి స్వర్ణ రథోత్సవం అత్యంత నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధి, బుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి సర్వాంగ సుందర ంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మంగళ వాయిద్యాల నడుమ మిరమిట్లు గొలుపే రీతిలో అలంకరించిన స్వర్ణరథంపై వుంచి మరోమారు అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడా వీధుల్లో స్వామి, అమ్మవార ్లను ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి.టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, రవి, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అలిపిరిలో బేస్‌క్యాంపునకు డిజైన్ తయారుచేయాలి

-టిటిడి ఛైర్మన్ నాయుడు

తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:
రానున్న వేసవినాటికి భక్తులకు ఇబ్బంది లేకుండా వసతి సౌకర్యం, క్యూలైన్లు, రహదారులు, తాగునీరు తదితర సౌకర్యాలపై ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు సూచించారు. నిర్మాణాలకు సంబంధించి ఏదేని పాలనాపరమైన సమస్యలు తలెత్తితే పాలకమండలి దృష్టికి తీసుకురావాలన్నారు. అలిపిరిలో భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న బేస్‌క్యాంపుకు డిజైన్ తయారుచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తిరుమల, తిరుపతిలో పనులు పూర్తిచేయాలన్నారు. ఒంటిమిట్టలో హనుమంతు విగ్రహం, ఆలయంలో అభివృద్ధిపై నిర్దేశం చేశారు. మంగళవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఇంజనీరింగ్ పనులు అభివృద్ధిపై, సకాలంలో పూర్తిచేయాల్సిన అవసరంపై బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారామ్, నరేశ్‌కుమార్, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఈఓ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు.

యూరియా కోసం రైతుల ఘర్షణ

- ప్రారంభించిన 5 గంటల్లో అయిపోయిన యూరియా

రొంపిచెర్ల, జనవరి 6, ప్రభాతవార్త:
యూరియా కోసం రైతులు ఘర్షణ పడిన సంఘటన రొంపిచెర్ల మండలం గానుగచింత రైతు సేవా కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. రైతుల కథనం మేరకు.. గానుగచింత రైతు సేవా కేంద్రానికి మోటుమల్లెల, గానుగచింత గ్రామ పంచాయతీలకు చెందిన సుమారు 2250 మంది రైతులకు 400 బస్తాల యూరియా సోమవారం వచ్చింది. దీంతో రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జి రాజేశ్వరి మంగళవారం ఉదయం 10 గంటలకు యూరియా పంపిణీ ప్రారంభించారు. అయితే యూరియా కొరత ఎక్కువగా ఉండటంతో రైతులు భారీగా చేరుకున్నారు. రైతుల పేర్లను వ్యవ సాయ శాఖ ఇన్‌చార్జి రాజేశ్వరి ఆన్ లైన్ చేసి ఇస్తుండగా మరికొందరు రైతులు పేర్లు ఆన్ లైన్ చేయకుండానే పంచాయతీ అధికారుల సాయంతో యూరియా తీసుకుని వెళ్లారు. ఎక్కువగా ఒక గ్రామానికి చెందిన రైతులే తీసుకెళ్లారని మరికొందరు అభ్యంతరం చెప్పారు. మధ్యాహ్నం 2 గంటలకే 400 బస్తాల యూరియా పంపిణీ అయి పోయింది. దీంతో తూర్పు గడ్డ, పడమర గడ్డ రైతులు ఘర్షణకు దిగారు. దీంతో రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జి రాజేశ్వరి ఇరువర్గాలకు సర్ది చెప్పి మరోవారం రోజులలో 300 బస్తాల యూరియా తెప్పించి ఇస్తామన్న హామీతో రైతులు వెనుతిరిగారు.

- మోటుమల్లెల రైతు సేవా కేంద్రంలోనే ఇవ్వాలి

మోటుమల్లెల గ్రామపంచాయతీకి చెందిన రైతులకు మోటు ఓమల్లెల రైతు సేవా కేంద్రంలోని యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గానుగచింత,

మోటుమల్లెలలో రెండు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఎరువులు, విత్తనాలు పంపిణీ చేసి వారిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం మోటుమల్లెల రైతు భరోసా కేంద్రాన్ని రద్దుచేసి రెండు గ్రామపంచాయతీ లకు గానుగచింత రైతు సేవా కేంద్రంలోనే ఎరువులు ఇస్తున్నారు. అయితే మోటు మల్లెల గ్రామపంచాయతీ రైతులకు తెలియకుండానే ఎరువులు పంపిణీ జరిగిపోతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విడత మోటుమల్లెల రైతులకు అక్కడే యూరియా పంపిణీ చేస్తామని రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జి రాజేశ్వరి రైతులకు హామీ ఇచ్చారు.

మండల అభివృద్ధిలో పాలుపంచుకోండి: వైస్ ఎంపీపీ

రైల్వేకోడూరు, జనవరి 6 ప్రభాతవార్త
పట్టణంలోని మండల సభ భవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో పి.జయశ్రీ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ధ్వజారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా మామిడి పంట కోత సమయంలో రైతులు గిట్టుబాటు ధరలు లేక ప్యాక్టరీలకు విక్రయించేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి ఇబ్బందులను అధిగమించాలంటే మ్యాంగో బోర్డు ఏర్పాటు చేసి రైతులు మామిడి పంటను మ్యాంగో బోర్డుకు విక్రయించడం ద్వారా గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందని అన్నారు. బ్యాంక్ ఆఫ్ బోర్డు ఏర్పాటుకు గ్రామపంచాయతీ సమావేశాలలోనూ సర్పంచులు తీర్మానాలు చేసి ఎంపీడీవో ద్వారా జిల్లా అధికారులకు పంపుతామని అన్నారు. అధికారులు స్పందించి మ్యాంగో బోర్డు ఏర్పాటు చేసి మామిడి రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ గ్రామాలలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలను ఈ నెల 10 వరకు పొడిగించారని, ఈ కార్యక్రమంలో గ్రామాలలో పరిశుభ్రత, వీధిలైట్లు ఏర్పాట్లు, పనులు నిర్వహించాలని అన్నారు. ఫేస్ వన్‌లో స్వచ్ఛ రథం కార్యక్రమం గురించి గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం స్వచ్ఛ రథంపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని ఎంపీటీసీ మల్లికార్జున ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పగడాల వరలక్ష్మి మాట్లాడుతూ వెలుగు ద్వారా డ్వాక్రా మహిళలకు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ఎంపీడీవో జయశ్రీ, తాసిల్దారు అమర్నాథ్ ను సర్పంచులు ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ ఏఓపిఆర్డి హరితమ్మ వైస్ ఎంపీపీ2 మంజుల, ఏవో చంద్రబాబు రాజు, శ్రీకాంత్, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలపై రూ. 4,498 కోట్ల

విద్యుత్ భారం తగ్గింపు : సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి జనవరి 6 ప్రభాతవార్త
చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలులో భాగంగా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలపై రూ.4,498 కోట్ల విద్యుత్ భారం పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పించారని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. 2019-24 మధ్యకాలంలో ట్రూ అప్ చార్జీలు రూ.4498 7 కోట్లు వసూలు చేసేందుకు ఏపీఈఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ భారాన్ని ప్రజలపై వేయొద్దని, ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించటం ప్రజలకు మేలు చేసే విషయంగా పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితంగా ఏపీఈఆర్సి ఏర్పాటు అయిన 1999 నుండి తొలిసారి ట్రూ డౌన్ చార్జీలు నమోదు అవుతున్నాయన్నారు. ట్రూ డౌన్ అమలు ద్వారా తమ ప్రభుత్వం విద్యుత్ చార్జీల్లో ఖియూనిట్కు 13 పైసలు తగ్గించిందని ఖి తెలియజేశారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టమైన హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వేలకోట్ల ట్రూ అప్ ద్వారాన్ని ప్రజలపై పడకుండా చూడటం చారిత్రాత్మక నిర్ణయంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభివర్ణించారు. విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని ప్రమాణస్వీకారం రోజున రాష్ట్ర ప్రజల పై విద్యుత్ చార్జీల భారం లేకుండా చుస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ మోహన్ రెడ్డి తన అయిదేళ్ళ అస్తవ్యస్త పాలన విధానాల ద్వారా 5 ఏళ్ళ పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రూ.5.19 లకు యూనిట్ విద్యుత్ ను కొనుగోలు చేయగా తమ ప్రభుత్వం రూ.4.70 కొనుగోలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో వయనింపజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యమిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలియజేశారు. సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్లు అందించడంతో పాటు బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు కూటమి ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే బొజ్జల పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు..

ఉద్యాన రైతులకు పలు రాయితీలు

- ఉద్యాన పంటలకు ఈ ఏడాది రూ.32 కోట్లు ఖర్చు : కలెక్టర్

చిత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త:
ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ఉద్యానశాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్ళి వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉద్యానశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు మార్చి 31లోపు ఎంఐడిహెచ్, రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన, ఆయిల్‌ఫామ్ సాగు కింద 32 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఉద్యానశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి తక్కువ సాగు ఖర్చుతో అధిక ఆదాయం పొందేలా శిక్షణ ఇచ్చి రైతును ఆర్థికంగా ముందుకు తీసుకెళ్ళాలని ఆదేశించారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణ పథకం కింద మామిడి, దానిమ్మ, టిష్యుకల్చర్, ఆరటి, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, నేరేడు, ఉసిరి, చింత, బత్తాయి, సీతాఫలం పంటల విస్తీర్ణం పెంచడానికి 40 శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. అలాగే పూల సాగులో చామంతి, బంతి, రోజా, సంపంగి సాగు ప్రోత్సహించడానికి 50 శాతం రాయితీ, అలాగే అధిక విలువలు కల్గిన పాలిహౌసులు, షెడ్‌నెట్ హౌసుల ద్వారా పంటలు సాగు చేయడానికి 50 శాతం రాయితీ కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో నగరి, విజయపురం, నిండ్ర, కార్వేటినగరం, జిడినెల్లూరు, ఎస్ఆర్ పురం మండలాల్లో ఆయిల్‌ఫామ్ తోటలను 300 హెక్టార్ల విస్తరించడానికి సబ్సిడీతో ప్రోత్సహిస్తున్నామన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉద్యాన, పశుసంవర్థకశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. అలాగే బంగారుపాళ్యం, శాంతిపురం, వి.కోట క్లస్టర్లు, ఉద్యానశాఖ అధికారులు కొన్ని అంశాల్లో వెనుబడి వున్నారని వీరు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో అధికమించడానికి పూపుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉద్యానశాఖ డిప్యుటీ డైరెక్టర్ మురళీ, ఎడి కోటేశ్వరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి నిర్లక్ష్యంతో ఎస్పీడిసిఎల్ వినియోగదారులకు ఇక్కట్లు

కొత్త విద్యుత్ మీటర్ల కోసం నెలల తరబడి ఎదురుచూపులు
అవిలాల సబ్‌స్టేషన్ పరిధిలో ఫిర్యాదులు వెల్లువ

తిరుపతిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త:
విద్యుత్ వినియోగదారులకు మెరుగైన...నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా ఏపిఎస్పీడిసిఎల్ సిఎండి అనితర కృషి చేస్తున్న విషయం విదితమే. విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరణకు ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్న 12:30 గంటల వరకు 'దయల్ యువర్ ఏపిఎస్పీడిసిఎల్ సిఎండి' కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న కొంతమంది అధికారులు మాత్రం భిన్నంగా వ్యవహరిస్తూ వినియోగదారుల సమస్యలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెలువేత్తుతున్నాయి.

ఎనిమిది నెలలైనా అదనపు మీటరు ఇవ్వలేదు: ఎ.మురళీమోహన్

అవిలాల గ్రామ పంచాయతీ పరిధిలోని దోభిఘాట్ సమీపంలో నిర్మించుకున్న నూతన నిర్మాణాకి అదనపు మీటరు కావాలని ధరఖాస్తు చేసుకుని ఏడు నుంచి ఎనిమిది నెలలైన విద్యుత్ మీటరు ఇవ్వలేదని వినియోగదారుడు ఎ.మురళీమోహన్ వాపోయారు. పలుమార్లు అవిలాల విద్యుత్ సబ్ స్టేషన్ తిరిగిన అధికారులు పట్టించుకోలేదన్నారు.

ఆరు నెలలుగా కొత్త మీటరు కోసం ఎదురుచూపులు: వినోద్‌నాయుడు

అవిలాల గ్రామ పంచాయతీలోని సుబ్బయ్యకాలనీలో తాను నూతనంగా నిర్మించుకొంటున్న ఇంటికి విద్యుత్ మీటరు కోసం ధరఖాస్తు చేసి ఆరు నెలలైన విద్యుత్ మీటరు ఇవ్వకుండా కుంటిసాకులు చెబుతున్నారని పి.వినోద్‌నాయుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇతరుల విద్యుత్ మీటరు నుంచి విద్యుత్ సర్వీస్ నుంచి విద్యుత్‌ను వినియోగించుకొంటునట్లు తెలిపారు.

వేదాంతపురంలోను అదే పరిస్థితి

తిరుపతిరూరల్ వేదాంతపురం గ్రామ పంచాయతీలో నిర్మించుకుంటున్న ఇంటికి విద్యుత్ మీటరు కోసం ధరఖాస్తు చేసుకుని మూడు నెలలైన మంజూరు చేయలేదని విద్యుత్ వినియోగదారుడు ఎన్.భానుప్రకాష్ వాపోయారు. అదేవిధంగా గాంధీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గరుడ నగర్‌లో మూడు విద్యుత్ మీటర్లకు ధరఖాస్తు చేసుకోగా రెండు విద్యుత్ మీటర్లు మాత్రమే ఇచ్చి, ఒకటి వెనక్కు తీసుకెళ్ళారని, అందులోను ఒక మీటరుకు మాత్రమే విద్యుత్ కనెక్షన్ ఇచ్చారని బాధితరాలు సరస్వతి వాపోయారు. రాజీవ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ అధికారులు స్పందించి మిగత మీటరు మంజూరు చేసి, రెండు విద్యుత్ మీటర్లకు కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నారు. అవిలాల, రాజీవ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లలో నెలకున్న విద్యుత్ మీటర్ల సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పెన్షనర్ల ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన

– జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్

చిత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త: పెన్షనర్లకు సంబంధించిన పలు ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఈ పథకాల ద్వారా వారు లబ్ధి పొందేలా చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఎఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ వివిధ సంస్థల్లో పని చేసే ఉద్యోగులు పదవి విరమణ పొందిన వెంటనే కలిగే పలు ప్రయోజనాలపై ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ యాజమాన్యాలు, సంస్థలకు ఎంప్లాయిస్ ఎన్రోల్మెంట్ పథకం, ప్రధానమంత్రి విశ్వకర్మ రోజ్గార్ యోజన పథకంలో ఉద్యోగులను నమోదు చేయాలన్నారు. ఈ పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. అలాగే సామాజిక భద్రత అర్హత కల్గిన ఉద్యోగులు వారు విధుల్లో చేరిన తేదీ నుండి ఉద్యోగుల భవిష్య నిధి పథకం, ఉద్యోగుల పెన్షన్ పథకం, ఉగ్యోగుల డిపాజిట్ ఇన్సురెన్స్ పథకం కింద సామాజిక భద్రత ప్రయోజనాలు పొందుతారన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి పద్మజ, ప్రాంతాయ పిఎఫ్ కమీషనర్ బిటి పత్క్షుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఈఎస్ఐ ఎం.మధుసూధన్, డిప్యుటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, జిల్లా జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి రవి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ చిన్నారావు, డిప్యుటీ కమీషనర్ ఆఫ్ సేల్స్‌టాక్స్ వి.పరదేశి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ముంగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

– డిఇఓ రాజేంద్రప్రసాద్

శ్రీరంగరాజపురం, జనవరి 6 ప్రభాతవార్త: జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ప్రతి విద్యార్థికి విద్యతోనే సాధ్యమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. డిఇఓ రాజేంద్రప్రసాద్ మంగళవారం కొత్తపల్లిమిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 7.45 గంటలకు పాఠశాలకు చేరుకున్న డిఇఓ రాజేంద్రప్రసాద్ పాఠశాలలో జరుగుతున్న టెన్త్ విద్యార్థుల ప్రత్యేక తరగతులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఇఓ టెన్త్ విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తుండటంతో చదువుపై మనస్సు పెట్టి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ముగ్గురు విద్యార్థులు అందుబాటులో వుండేలా చూసుకోవాలని, వారికి ప్రతి రోజు ఉదయం ఫోన్ చేసి సకాలంలో ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులను డిఇఓ కోరారు. ఎంఇఓలు అరుణాచలరెడ్డి, సబర్మతిలు, పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

తెలుగుదేశంకు కార్యకర్తలే మూల స్థంభాలు

– ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్

శ్రీరంగరాజపురం, జనవరి 6 ప్రభాతవార్త: తెలుగు దేశం పార్టీకి కార్యకర్తలు మూల స్తంభాలని, కార్యకర్తల అభివృద్ధికి తాను కృషి చేస్తానని ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ పేర్కొన్నారు. శ్రీరంగరాజపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉత్తమ కార్యకర్తలను గుర్తించి వారికి ప్రసంశాపత్రాలను అందించే కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కార్యకర్తలను ఆయన అభినందించారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేసి విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంథమనేని జయశంకర్‌నాయుడు, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు సిఎం చంద్రబాబుచే మరో స్వాతంత్ర్యం

కుప్పం,జనవరి 6 ప్రభాతవార్త

వైఎస్ జగన్ పాలనలో నలిగిపోయిన రాష్ట్రంలోని రైతులకు సిఎం చంద్రబాబునాయుడుద్వారా మరో స్వాతంత్ర్యం లభించినట్లయిందని ఎపిఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తహశీల్దార్ చిట్టిబాబు నేతృత్వంలో మండలంలోని వెందుగంపల్లి,గోనుగూరు గ్రామాల్లో జరిగిన రెవెన్యూగ్రామసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. జగన్ ప్రభుత్వంలో వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని సిఎం చంద్రబాబు రద్దు చేసి రైతుల భూములపై సర్వహక్కులు కల్పించారన్నారు. అసంబద్ధంగా గతంలో జరిగిన రీ సర్వే పొరబాట్లను సరిదిద్దుతూ మరలా గ్రామాల్లో కొత్తగా రీ సర్వే చేసి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందించడం జరుగుతోందన్నారు. అనంతరం రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, కనీసవేతనాల సలహామండలి సభ్యుడు శరవణ, కార్పోరేషన్ డైరెక్టర్ పార్థసారథి, యువనేతలు వేడి, అశోక్, రైతులు పాల్గొన్నారు.

మల్లానూరు సర్కిల్‌లో ఎల్ఇడి వెలుగులు

కుప్పం, జనవరి 6 ప్రభాతవార్త

కుప్పం పట్టణ సమీపం మల్లానూరు సర్కిల్‌లో సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో నూతన ఎల్ఇడి లైట్ల వెలుగులు వచ్చాయి. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్‌డా॥ బిఆర్ సురేష్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, కమీషనర్ శ్రీనివాసరావులు పూజ చేసి ఎల్ఇడి లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, మాజీఎంపిపి డా॥ వెంకటేష్,మాజీ సర్పంచ్ సురేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

బండపల్లిలో ఎంపిడిఒ తనిఖీలు

శాంతిపురం, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని సి.బండపల్లి గ్రామంలో ఎంపిడిఒ పిఆర్ కుమార్ తనిఖీలు చేపట్టారు. గ్రామంలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. గతంలో వేసిన తాగునీటి పైపులు మార్చాలని గ్రామస్తులు కోరగా త్వరలో మార్చుతామని ఎంపిడిఒ చెప్పారు. అలాగే గ్రామంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. కాగా గ్రామానికి మరో పది ఎల్ఇడి లైట్లు మంజూరుచేయాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం చేద్దాం

కల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టి పంట సిరులు పండించాలని పులిచెర్ల మండలం వ్యవసాయ శాఖ అధికారిణి లీలా కుమారి అన్నారు. మంగళంపేటలో రైతు మునిరత్నం మామిడి తోటలో తోటకు కావలసిన దశపర్ణి కషాయం తయారు చేశారు. అనంతరం దశపర్ణి కషాయానికి కావలసిన ముడి పదార్థాలు తయారు చేసే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. మంగళంపేటలో ప్రతి సోమవారం కెనరా బ్యాంక్ పక్కన ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలను విక్రయిస్తున్నట్లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ రమేష్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మునిచంద్ర, రామచంద్రయ్య, పవన్, రైతులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

రొంపిచెర్ల, జనవరి 6, ప్రభాతవార్త: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన రొంపిచెర్ల క్రాస్ హైవే రోడ్డులో చోటు చేసుకుంది. సోమవారం రాత్రి 10:30 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొని వెళ్ళిపోయింది. గ్రామస్థులు గమనించి వెంటనే పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. దీంతో రొంపిచెర్ల ఎస్ఐ మధుసూదన్ సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తికి సంబంధించిన వారు ఉంటే కల్లూరు సర్కిల్ సీఐ 9490617885, రొంపిచెర్ల ఎస్ఐ 9440900709లకు సంప్రదించాలని కోరారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి జనబాట

– ఎస్పీడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి

పెనుమూరు, జనవరి 6 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను గుర్తించి ఎప్పటకప్పుడు పరిష్కరించడానికి ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో జనబాట కార్యక్రమం నిర్వహిస్తామని ఎపిఎస్పీడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలో మంగళవారం మాణిక్యరాయినపల్లి, రాఘవరెడ్డిపల్లి గ్రామాల్లో జరిగిన జనబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం విద్యుత్ సమస్యలు గుర్తించి పరిష్కారం చూపుతామన్నారు. ఈ క్రమంలో పెనుమూరు-పూతలపట్టు రహదారిలో ప్రమాదకరంగా వున్న లెవన్ కెవి లైన్ గుర్తించి వెంటనే అక్కడికక్కడే రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఆ రహదారిలో ప్రయాణం చేసే ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో డిఇ శేషాద్రిరెడ్డి, ఎఇ తులసీప్రసాద్, ఎల్ఎం రాజేంద ర్‌రెడ్డి, నౌషాద్‌భాష తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వే సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక శిబిరాలు

గుడిపాల, జనవరి 6 ప్రభాతవార్త: భూముల రీ-సర్వే సమస్యలకు సంబంధించి పరిష్కరించడానికి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని, రైతులు ఈ శిబిరాలకు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దారు శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని పేయనపల్లి, మెగరాలపల్లి గ్రామాల్లో తహసిల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో రీ-సర్వే శిబిరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ చెన్నకేశవులునాయుడు హాజరయ్యారు. ఈ శిబిరంలో రైతుల నుండి అందిన ఫిర్యాదుల్లో చాలా వరకు జాయింట్ ఎల్‌పిఎంఎస్ ఖాతాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఈ సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తహసిల్దారు శ్రీనివాసులు పేర్కొన్నారు. అలాగే రీ-సర్వే సమస్యలను పరిష్కరించడానికి ప్రతి నెల మండల వ్యాప్తంగా రెవెన్యూ శిబిరాలు నిర్వహిస్తామని తహసిల్దారు తెలిపారు. మండల తహసిల్దారు గోపినాథ్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆశా దినోత్సవం

గుడిపాల, జనవరి 6 ప్రభాతవార్త: మండలం కేంద్రం గుడిపాల పిహెచ్‌సిలో మంగళవారం ఘనంగా ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ చంద్రమహేష్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో నిర్వర్తించాల్సిన అంశాలను వివరించారు. క్షేత్ర స్థాయిలో ఆశాలు చిన్నపిల్లలను గుర్తించి టీకాలు కచ్చితంగా వేయాలన్నారు. అలాగే గర్భవతులను కచ్చితంగా కలిసి పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళాలని, హైరిస్క్ గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆశాలు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో వుండి వారికి పక్కాగా వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే టిబి వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ఎదైనా అంటు వ్యాధులు ప్రబలితే సత్వరం వైద్యాధికారులు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బాల సూర్యనారాయణ, సిబ్బంది విజయ, చంద్రశేఖర్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సత్వరం స్కూల్ స్వీపర్లకు జీతాలు

చిత్తూరుహెల్త్, జనవరి 6 ప్రభాతవార్త: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పారిశుధ్య విభాగంలో స్కూల్ స్వీపర్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సత్వరం జీతాలు చెల్లించాలని లేకుంటే జనవరి 10 నుండి కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేస్తామని జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజు స్పష్టం చేశారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో మంగళవానం జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజు ఇన్‌ఛార్జీ మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్‌లను కలిసి స్కూల్ స్వీపర్ల సమస్యలను వివరించారు. ఇన్‌ఛార్జీ కమీషనర్ వెంకటరామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ రాజేష్‌లు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీలోపు జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కొర్యక్రమంలో ఎఐటియుసి నాయకులు దాసరి చంద్ర, గోపినాథ్, మణి, బాలాజీరావు, భాగ్యలక్ష్మీ, కస్తూరి, ప్రవీణ్, మునిరత్నం పాల్గొన్నారు.

నలుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

శాంతిపురం, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని రేగడదిన్నేపల్లి గ్రామ సమీపంలో మంగళవారం పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ తెలిపారు. కర్ణాటకలోని కోలారుకు చెందిన చంద్రప్ప (40)తో పాటు మరో ముగ్గురు నిందితులు పట్టుబడ్డారన్నారు. వారి నుంచి రూ4430లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

మండలంలో ఆర్డీఓ తనిఖీ

పాలసముద్రం జనవరి 6 ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనితీరు మెరుగుపర్చడం, ప్రజలకు అందాల్సిన సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు ఆర్డీఓ హఠాత్తుగా మంగళవారం మండలాన్ని తనిఖీ చేశారు. మండలంలోరాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. గత కొన్ని నెలలుగా చౌక దుకాణం నెంబర్ 10 లో లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు సరిగా ఇవ్వలేదని పత్రికల్లో వార్తలు రావడంతోపదో నెంబర్ రేషన్ దుకాణాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం

గంగాధర నెల్లూరు, జనవరి 5 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే విద్యార్థినీ, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి వుండాలని చిత్తూరు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సీనియర్‌సివిల్ జడ్జి ఎంఎస్ భారతి అన్నారు.మంగళవారం విశ్వం పబ్లిక్ స్కూల్‌లో చట్టాల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భారతి మాట్లాడుతూ బాల బాలికలు సమాజంలో వాటిల్లే సమస్యలు వాటిని ఎలా ఎదుర్కోవాలి, బాలబాలికలకు వున్న హక్కులు ఏమిటి దీనిని ఎటువంటి పరిస్థితుల్లో ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశంపై వివరించారు.అలాగే ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులు పిల్లలను సక్రమమైన మార్గంలో పయనింప చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు శెట్టి, కరస్పాండెంట్ జయచంద్ర ప్రిన్సిపాల్, చిట్టిబాబులతో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రసాయనిక ఎరువులు మానండి.. జీవన ఎరువులు వేయండి

బైరెడ్డిపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలంలో రాష్ట్రీయ కృషి వికాస యోజన రబీ2025-26 భాగంగా మంగళవారం చిత్తూరు జిల్లా వనరుల కేంద్రం, ఏరువాక కేంద్రం, చిత్తూరు ఆధ్వర్యంలో "సేంద్రియ వ్యవసాయంతో కూరగాయల పంటలు సాగు,సస్య రక్షణ" పై రైతులకు శిక్షణ, క్షేత్రస్థాయి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్) చిత్తూరు కో ఆర్డినేటర్,ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా. రామకృష్ణారావు, , జిల్లా వనరుల కేంద్రం, చిత్తూరు, వ్యవసాయ సహాయ సంచాలకులు, చిత్తూరు, జి. వాసు , రైతు సాధికారిక సంస్థ మరియు వ్యవసాయ శాఖ మరియు రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డా. ఎ. రామకృష్ణారావు మాట్లాడుతూ,రైతులు తమ పొలాలలో రసాయనక ఎరువులు విచక్షణ రహితంగా వేస్తున్నారని, అందువలన సారవంతంగా ఉన్న భూములు అన్ని కూడా నిస్సారమై పోతున్నాయని రైతులకు తెలియజేశారు. కూలీల సమస్య బాగాపెరిగిపోయిందని, అందువల్ల రైతులు ప్రత్యామ్నాయంగా "వ్యవసాయ యాంత్రీకరణ" వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు.

ఎస్టి హాస్టల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

రామకుప్పం, జనవరి 6 ప్రభాతవార్త

:స్థానిక ఎస్టి హాస్టల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలు పాటించాలని కుప్పం నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కృష్ణ నాయక్, జయశంకర్ కోరారు. మంగళవారం ఎస్టి హాస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. భోజనం తయారీ గదులు శుభ్రత పాటించాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాలు పిల్లలకు అందించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డిజిటల్ విధానంతో విద్యాబోధనలు ఎలా ఉన్నాయి అని ఆరా తీశారు. హాస్టల్, పాఠశాలలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

అట్రాసిటీ కేసుపై విచారణ చేపట్టిన డిఎస్పీ

చౌడేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుపై మదనపల్లి డిఎస్పీ మహేంద్ర విచారణ చేపట్టారు. పట్టణంలోని హై స్కూల్ వీధిలోని సిఎస్ఐ చర్చి కాంప్లెక్సులో ఈనెల 4న పెయింట్ దుకాణం యజమాని గంగాధరంపై పెద్దకొండామర్రి శ్రీదేవి, రాజేష్‌రెడ్డి, చిన్నకొండామర్రి ఆటో డ్రైవర్ చెంగల్రాయుడులు దాడి చేసి దుకాణంలోని పెయింట్ డబ్బాలను తీసుకెళ్ళి, దుకాణాన్ని మూసేశారు. ఈమేరకు బాధితుని ఫిర్యాదుపై ఎస్ఐ నాగేశ్వరరావు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయం విధితమే. మదనపల్లి డిఎస్పీ మహేంద్ర సంఘటనా స్థలాన్ని పరిశీ లించి ఉదంతాన్ని బాధితుడు గంగాధరంను అడిగి తెలుసుకొన్నారు. దాడి జరిగిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పుంగనూరురూరలసిఐరాంభూపాల్, ఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర దిశగా గ్రామీణ ప్రాంతాలు : లీలామాధవి

చౌడేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

స్వచ్ఛాంధ్ర దిశగా గ్రామీణ ప్రాంతాలుం డాలని ఎంపీ డిఓ లీలామాధవి అన్నారు. స్థానిక పరిపాలనా భవ నంలో ఎ.కొత్తకోట, లద్దిగం, పెద్దకొండామర్రి, పెద్దయల్లకుంట్ల, చౌడేపల్లి, పుదిపట్ల పంచాయతీలకు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా తడి, పొడి చెత్తల ను సేకరించుకొనేందుకు తోపుడుబండ్లనందించారు. గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లు ఇళ్ళకు వెళ్ళి చెత్తను సేకరించుకొని సమీపంలోని డంప్‌యార్డుల్లో వేయాలన్నారు. సమిష్టి కృషితో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ.

యర్రావారిపాలెం, జనవరి 6, ప్రభాతవార్త

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్. మహేష్ బాబు ఆవిష్కరించారు. యర్రావారి పాలెం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలసి డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనకు, విద్యా ప్రమాణాల అభివృద్ధి కోసం యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ఎనలేని కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ నాగభూషణం, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్.సుబ్రమణ్యం, యూటీఎఫ్ నాయకులు కోశాధికారి ఆర్. సురేష్ బాబు, ఆర్. జయరామ్, బాలసుబ్రమ్యం, సుదర్శన్, సుబ్బరాజు, భారతి, కవిత, అలియాస్ బేగం, రోజా, సుజాత, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో సహా వ్యక్తి అరెస్ట్

శాంతిపురం, జనవరి6 ప్రభాతవార్త

మండలంలోని ఎస్.గొల్లపల్లి గ్రామంకు చెందిన ఓ వ్యక్తిని గంజాయితో సహా పట్టుకుని అరెస్ట్ చేసినట్లు రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ తెలిపారు. ఎస్.గొల్లపల్లికి చెందిన అశోక్ అనే వ్యక్తి వద్ద రెండువేల రూపాయల విలువైన 200గ్రాముల ఎండు గంజాయి పట్టుబడిందన్నారు. మండల ఉప తహశీల్దార్ నందినిదేవి,విఆర్వోలసహకారంతోతాముదాడులునిర్వహించామన్నారు. నిందితుడ్ని కోర్టుకు తరలించామన్నారు.

భోగాపురం ఎయిర్‌పోర్టు ఆలోచన సిఎం చంద్రబాబుదే

శాంతిపురం, జనవరి 6 ప్రభాతవార్త భోగాపురం ఎయిర్‌పోర్టు ఆలోచన చేసింది సిఎం చంద్రబాబునాయుడేనని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. 2014-19లోనే సిఎం చంద్రబాబు ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేసి నేడు పూర్తిచేయించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకనే పనులు వేగవంతం అయ్యాయన్నారు. ఈనెల 4న భోగాపురంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయిందని మరో ఆరు నెలల్లో ఎయిర్‌పోర్టు పూర్తిస్థాయిలో ప్రారంభం అవుతుందన్నారు. అయితే ఎయిర్‌పోర్టు నిర్మాణం తమ ఘనతేనని వైకాపా నేతలు ప్రచారం చేయడం తగదన్నారు. ఎయిర్‌పోర్ట్‌పై మాజీ సిఎం జగన్ మాటలను జనం మరచి పోలేదన్నారు. వైజాగ్ ఎయిర్‌పోర్టులోనే ఈగలు తోలుకుంటున్నారని ఇంకా కొత్త ఎయిర్‌పోర్టులు ఎందుకని ఉత్తరాంధ్రను అవమానించేలా వ్యాఖ్యలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

కుప్పంలోనే వాహనాల ఎఫ్‌సికై వినతి

కుప్పం,జనవరి 6 ప్రభాతవార్త కుప్పం ప్రాంత వాహనదారుల సౌకర్యార్థం కుప్పంలోనే వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను రవాణాశాఖ అధికారులు మంజూ రు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్‌లకు కుప్పం మినీ లారీ, టెంపో డ్రైవర్ యూనియన్ నేతలు వినతిపత్రాలు అందించారు. గతంలో స్థానిక ఇండస్ట్రియల్ పార్కు వద్ద పలమనేరు ఎంవిఐ వాహనాలు పరిశీలించి ఎఫ్‌సి చేయించేవారన్నారు. గతనెలరోజులుగా బంగారుపాళ్యంకు మార చడంతో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు.కుప్పంలోనే ఈ

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

రేణిగుంట, జనవరి 6 ప్రభాతవార్త ంణిగుంట పాత చెక్పోస్ట్ వద్ద మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాజేంద్ర కుమారుడు సాయి గణేష్ పుట్టినరోజు సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యు లంతాముందు కొచ్చిపేదలకుసేవాకార్యక్రమాలు నిర్వహించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూలియన్ రాజు అన్నారు. అందరూ రాజేంద్రను ఆదర్శంగా తీసు కొని ప్రజా సేవ చేయాలనిపిలుపు నిచ్చారు. రేణిగుంటలైన్స్క్లబ్సభ్యులుపాండ్యన్, నవీన్, మునిరత్నం, ప్రభు పాల్గొన్నారు.

పెరుగుతున్న పరశురామేశ్వరుని హుండీ రాబడి

ఏర్పేడు, జనవరి 6 ప్రభాతవార్త గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరుని హుండీ రాబడి వేలల్లోంచి లక్షల్లోకి పెరిగింది. గత నాలుగు నెలల నుంచి దశల వారిగా ఆదాయం పెరుగుతుంది. మంగళవారం హుండీలను లెక్కించగా రూ.12లక్షల 16వేల 414లు వచ్చింది. గతంలో వేలల్లో ఉండేది. అన్నదానం ద్వారా రూ69,416లు వచ్చిందని చైర్మెన్ బత్తల గిరినాయుడు ప్రకటించారు. లెక్కింపుకు జిల్లా దేవాదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ వినోద్ కుమార్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది

పవార్ ఆశయాలు మహోన్నత మైనవి

శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని మున్సిపల్ సరస్వతీబాయి ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ గ్రంథాలయ గదిని ది స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్ పవార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తాము కష్టపడి సంపాదించుకున్న సంపాదనలో ఎంతో కొంత సమాజశ్రేయస్సుకు వినియోగించాలన్నది పవార్ కుటుంబం ఆశయం. నాడు పెద్దలు నేడు వారి సంతంతి ఈ విధానాలనే అమలు చేస్తున్నారు. వారి ధాతృత్వంలో భాగంగా ఏర్పాటైన పాఠశాలలో విద్యార్థులకు గ్రంథాలయ వ్యవస్థ ఎంతో అవసరమని భావించి శారద ట్రస్టు ద్వారా విద్యార్థులకు ప్రత్యేక గ్రంథాలయ గదిని నిర్మించి మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ పివి రామచంద్రారావు, సరస్వతీ బాయిలు చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పివిఆర్ గ్రూప్ డైరెక్టర్ పరమేశ్వరరావు మాట్లాడుతూ తమ తాత ఆశయ సాధనకు నానమ్మ సరస్వతీబాయి పేర ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థుల అవసరాలను గుర్తించి తమ పరిధిలో కల్పించుటకు ప్రయత్నిస్తున్నామన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ పివిఆర్ కుటుంబం మున్సిపల్ అభివృద్ధికి అలాగే విద్యాభివృద్ధికి అందిస్తున్న సహకారం ఎనలేనిదన్నారు. ఈ ప్రారంభోత్సవంలో పివిఆర్ గ్రూప్ డైరెక్టర్ ప్రతాప్‌రావు వి.పవార్, జనార్ధన్‌రావు జే పవార్, ముకుందరావుజేపవార్, పివి శంకర్ స్థానికులు రిటైర్ జడ్జి రాధాకృష్ణ, గురుధశరదన్, మోహన్‌రావు, శెట్టిపల్లి సుబ్రమణ్యం, శెట్టిపల్లి సురేష్, జివి రమణమూర్తి(స్వామి) మిన్నల్ రవి, డాక్టర్ ఎం.ఉమేష్‌రావు, మాజీ కౌన్సిలర్ మహాబూబ్‌బాషా, రత్నం రెడ్డి, మహేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్లు శుభ్రం చేస్తున్న టిడిపి నాయకులు

తొట్టంబేడు జనవరి 6 ప్రభాతవార్త రామచంద్రపురం గ్రామంలో రోడ్లు అప్ర శుభ్రంగా ఉండడంతో ప్రధానంగా శ్రీకాళహస్తి పిచ్చటూరు ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు చెత్త చేరి దుర్గంధమైన వాసన వేదజల్లుతోందని రామచంద్రపురం తెలుగుదేశం నాయకులు సుబ్రహ్మణ్యం, విజయ్ లు మంగళవారం జెసిబి తో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించారు. అనంతరం వీధిలైట్లు ఏర్పాటు చేశారు. రానున్న సంక్రాంతిని దృష్టిలో గ్రామం అంధకారంలో ఉందని వీధిలైట్లు ఏర్పాటు చేశారు.

రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన...పలువురు నాయకులు

తొట్టంబేడు జనవరి 6 ప్రభాతవార్త శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం రౌతు సూరమాల గ్రామానికి చెందిన డీలర్ రామయ్య అనారోగ్యంతో మృతి చెందారు, ఆయన పార్థివ దేహానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు కుమారుడు దిలీప్ నాయుడు,, తొట్టంబేడు మండల వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, పులి శ్రీకాంత్, చింత రాజేంద్ర లు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

రాస్ చే ఉచిత కంటి వైద్య శిబిరం

శ్రీకాళహస్తి రూరల్ (ఏర్పేడు) జనవరి 6 ప్రభాతవార్త రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపక కార్యదర్శి అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ జి మునిరత్నం 90వ జయంతి రాస్ సేవా నిలయం పాపానాయుడుపేటలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాజశేఖర్ నాయుడు, అధ్యక్షులు బాల భారతి ప్రోగ్రాం రాస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాట్లాడుతూ జి మునిరత్నం ప్రారంభించిన కార్యక్రమాల ద్వారా నాలుగు రాష్ట్రాలలో లక్షల మంది పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, రైతులకు మత్తు వ్యసనపరులకు, కుటుంబ కలహాల వారికి మొదలైన ఎన్నో కార్యక్రమాల ద్వారా లబ్ధి చేకూరుతుందని, సేవా కార్యక్రమాల ఆశాజ్యోతి అని కొనియాడారు. బాలాజీ నాయుడు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ రాస్, వారు మాట్లాడుతూ కృషివలడు నిరంతరం సేవ తత్పురుషుడు ఆయన నాటిన విత్తనాలు నేడు మహావృక్షాలై ఎదుగుతున్నామని తెలియజేశారు. లలితా కరుణాకరన్ , పాపా నాయుడు పేట సర్పంచ్ వారు మాట్లాడుతూ ఆయన చేసిన కార్యక్రమాల గురించి విన్నామే గాని ఆయన్ని చూసే భాగ్యం మేము నోచుకోలేదు ఆయన చేసిన కార్యక్రమాలు కళ్ళకు కట్టినట్టుగా కనబడుతున్నాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ వారు పూజా కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. హరిబాబు ప్రాజెక్ట్ ఆఫీసర్ జన శిక్షణ సంస్థాన్ ఆయన మాట్లాడుతూ టైలరింగ్ శిక్షణా కార్యక్రమం పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు జన శిక్షణ సంస్థ ద్వారా అందించడం జరిగింది. డాక్టర్ వెంకటేశ్వర్లు వాసన్ ఐ కేర్ తిరుపతి వారు కంటి సమస్యలకు ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కరించుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ ,జనరల్ ఫిజీషియన్ గైనకాలజిస్ట్ వి.సుప్రజ, డి ఎన్ ఆర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారు , స్త్రీల సమస్యల గురించి, నెమ్ము ఆయాసం నీరసం గుండె సమస్యలకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్టీస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల 359 మంది ఈ శిబిరంలో పాల్గొన్నారు.

నివాళులు..

తొట్టంబేడు జనవరి 6 ప్రభాత వార్త శ్రీకాళహస్తి నియోజక వర్గం తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు ముని రాజా నాయుడు మాతృమూర్తి మరణించడంతో వారి పార్థివ దేహానికి పార్టీలతో సంబంధం లేకుండా వివిధ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మునిరాజా నాయుడిని పరామర్శించి ఓదార్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రెడ్డివారి గురవారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి దశరదచారి, రాష్ట్ర వన్నికల క్షత్రియ డైరెక్టర్ మిన్నల రవి, రాష్ట్ర బీసీ కార్య నిర్వాహ కార్యదర్శి ఉమేష్ రావు, తొట్టంబేడు పిఎసిఎస్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్, క్లస్టర్ ఇంచార్జ్ బాలాజీ రెడ్డి ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దొరై రాజు రెడ్డి, పార్టీ నాయకులు వజ్రం కిషోర్ ,కలత్తుర్ కుమార్ ,మునిరాజా యాదవ్ ,సుదర్శన్ రెడ్డి ,కోట చంద్రశేఖర్ ,సదా శంకర్ నాయుడు ,రాము, ప్రకాష్ ,గిరి నాయుడు ,శివారెడ్డి , శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంచులు తారక శ్రీనివాసులు, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ సురేష్, తొట్టంబేడు క్లస్టర్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు , వాసు నాయుడు, కమలాకర్, మాజీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు తదితరులు ఉన్నారు.

వార్తతో అనుబంధం మరువరానిది : కమిషనర్

శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త తెలుగు పత్రికా రంగంలో జాతీయ తెలుగు దినపత్రిక ఓ సంచలనం అని శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ అన్నారు. మంగళవారం వార్త దిన పత్రిక 2026 క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వార్తతో ఉన్న అనుబంధాన్ని పంచుకు న్నారు. వార్త దినపత్రిక ప్రారంభరోజుల్లో తాను హైదరాబాద్ పరిసరాల్లో పనిచేసే వాణ్ని అని, తమతోపని చేసే కొందరు రాత్రి వేళల్లో హిందీ వార్త అనువాదానికి వెళ్ళే వారని గుర్తుతెచ్చుకున్నారు. వార్త దినపత్రిక ప్రారంభంలో ఎన్నో సంచలనాలు సృష్టించిందన్నారు. జర్నలిజానికి పెట్టింది పేరుగా ఉండేదన్నారు. నేటికి వార్త దిన పత్రికలో వార్తలు ఎంతో విలువలతో కూడినవి ఉంటున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఆవిష్కరణలో కమిషన్ భవాని ప్రసాద్‌తో పాటు విజయభాస్కర్, ఎఇఇ తేజస్వీని, లత, తేజస్వీని, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

తప్పుల పాస్‌బుక్‌లను అధికారులకు వాపసు ఇచ్చిన గ్రామస్తులు

తొట్టంబేడు, జనవరి 6 ప్రభాతవార్త తొట్టంబేడు మండలం మామిడి గుంటలో ప్రభుత్వం జారి చేసిన పాట్టాదారు పాస్‌పుస్తకాలను మంగళవారం లబ్దిదారులు వాపస్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కొత్తగాజారి చేసిన పాస్‌పుస్తకాల్లో అన్ని తప్పులు. ప్రభుత్వం రైతులకు అందుబాటులో తీసుకురావటానికి రీ సర్వే జరిపి పట్టాదారు పాస్ పుస్తకాలను రాజముద్రతో జారి చేసారు. గతంలో పరిపాలించిన నాయకులు తమ ఫోటోలతో జారి చేయగా దానిని సరిదిద్దుటకు కూటమి జారి చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాల్లో అన్ని తప్పులే. పేర్లు సరిగా లేదు. ఇందులో రైతులకు సంబంధించినరుణాలు పొందటానికి భూమి విక్రయాలు ఎలాంటి ఇబ్బంది లేకుండా పొందటానికి మేలు జరుగుతుందని భావించిన రైతులకు పుస్తకాలు చేతికొచ్చాక చూసి నివ్వెరబోతున్నారు. మామిడిగుంటలో జారి చేసిన 88 మంది రైతు పాస్‌పుస్తకాల్లో అన్ని తప్పులే దాంతో వారందరూ మంగళవారం వాటిని తెచ్చి తహశీల్దార్ టెబుల్‌పై పోసారు.

ప్రతిభ అవార్డులలో సత్తా చాటిన సెవెన్ హిల్స్ విద్యార్థులు

రామచంద్రాపురం, జనవరి 6 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం అందించిన ప్రతిభ అవార్డులలో వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇందులో భాగంగా బి ఫార్మశీ విభాగంలో సాయి హరిప్రియ, కీర్తన, ఫార్మా డి విభాగంలో వర్షిణి, సౌమ్య, ఎం ఫార్మశీ విభాగంలో రోహిణీ, ఆకాష్, చంద్ర, నవీన, శోభన, లిఖిత రెడ్డి, హారిక తమ సత్తాచాటి అవార్డులను కైవశం చేసుకున్నారు. అవార్డు గ్రహీతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు, సిబ్బంది అభినందించారు.

గ్రానైట్ క్వారీ కి అనుమతి ఇవ్వొద్దు

భాకరాపేట, జనవరి 6 ప్రభాతవార్త: చిన్నగొట్టిగల్లు మండలం నెల్లుట్లవారిపల్లి గ్రామంలో మరోసారి గ్రానైట్ క్వారీ చర్చనీయాంశంగా మారింది. గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 1891/7, 1759/1, 1759/5, 1760/2, 1760/6, 1758/4, 1761/4, 1759/2, 1759/4, 1965/3 తదితర భూముల్లో గ్రానైట్ క్వారీలకు అనుమతులు ఇచ్చారంటూ సమాచారం వెలువడడంతో గ్రామంలో తీవ్ర దుమారం రేగింది. ఈ భూములు వ్యవసాయ భూములుగా ఉండగా, ఇటీవల కొంతమంది వ్యక్తులు అకస్మాత్తుగా సర్వే చేయడం ప్రారంభించడంతో గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వేలు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రానైట్ క్వారీ ఏర్పాటు వల్ల వ్యవసాయానికి, భూగర్భ జలాలకు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ అనుమతులు ఉంటే వాటిని వెంటనే రద్దు చేసి, గ్రామ ప్రయోజనాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫోటో : తాసిల్దార్ కు అర్జీ ఇస్తున్న రైతులు

నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించం..!

రామచంద్రాపురం, జనవరి 6 ప్రభాతవార్త: ఎంఎల్ఏ పులివర్తి నానిపై, టిడిపి నాయకులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించబోమని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి అన్నారు. రామచంద్రాపురంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 జూలై 27న రూ.21 లక్షలతో 6 ఆర్‌ఓ ప్లాంట్లను ఎంఎల్ఏ మంజూరు చేయించి, నిర్మాణాలు చేయించారన్నారు. అదేవిధంగా 2024 జూలై 31న తుడా నిధులతో రాయలచెరువు కట్టపై చేపల మార్కెట్, బస్ షెల్టర్ నిర్మించి ఎక్కడా లేని విధంగా అభివద్ధి పనులు చేసిన ఘనత ఎంఎల్ఏకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, టిడిపి నాయకులు కొట్టే నరశింహారెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, లీలాకృష్ణారెడ్డి, బమహేష్ రాయల్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అట్లాంటిస్ ది వరల్డ్ స్కూల్ వార్షికోత్సవం

తిరుపతి విద్య, జనవరి 6 ప్రభాత వార్త స్థానిక అట్లాంటిస్ ది వరల్డ్ స్కూల్ వారి 3వ వార్షికోత్సవం సింపోనీ వేడుక మహతి ఆడిటో రియం నందు అత్యంత ఆకర్షనియంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ కే.ఎస్.వాసు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడా నికి, విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా సమగ్రాభివృద్ధి దిశగా తీసుకెళ్ళడానికి పాఠశాల ఎల్లప్పుడు కృషి చేస్తోంది. అన్నారు. అలాగే వార్షికోత్సవ వేదిక పిల్లల సృజనాత్మకతకు, నాయకత్వ లక్షణాలకు టీమ్ వర్క్. ప్రతి సంవత్సరం తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం వల్లే ఈ వేడుక మరింత ప్రత్యేకంగా మారుతోంది అని అన్నారు. ఈ వేడుకల్లో అట్లాంటిస్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అన్నీ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వేంకటాచలపతి భరతనాట్యం, వన్ ఇండియా , స్పెక్ట్రమ్ ఆఫ్ టైం , గుడ్ ఓవర్ ఎవిల్ ,ఫాదర్స్ లవ్, భారత్ కి గాథ వంటి నృత్య నాట్య ప్రదర్శనలు విశేషంగా ప్రేక్షకులను కనువిందు చేశాయి. ఎస్ఎస్ సి 2025 లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మెడల్స్‌తో అభినందించారు. కిండర్గార్టెన్ కాన్వికేషన్ వంటి కార్యక్రమాలు వారి తల్లిదండ్రులకు మంచి అనుభూతిని కలిగించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎంపీ గురు మూర్తి , ప్రిన్సిపాల్ డా . ప్రజ్ఞాశ్రీ జి.ఇన్ ఛార్జీలు ,పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభ అవార్డ్స్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

తిరుపతి విద్య, జనవరి 6 ప్రభాత వార్త స్థానిక మహతి మహతి ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డ్స్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు .ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతూ విద్యా, సాంస్కృతిక రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పరిపూర్ణానంద స్వామీ, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూక స్వామి బాలాజీ, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు ఆరణి జగన్, రోబో రెస్టారెంట్ అధినేత భరత్ కుమార్ రెడ్డి, అను ఒకేషనల్ అధినేత మురళి మోహన్ యాదవ్, కార్పొరేటర్ అన్న అనిత హాజరై విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతిభ అవార్డ్స్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా వారు ముందడుగు వేస్తారని అభిప్రాయపడ్డారు. ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యార్థుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టూడెంట్స్ జేఏసీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఎపి స్టూడెంట్స్ జెఎసి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్ నగర అధ్యక్షులు వెంకటేష్ యూనివర్సిటీ అధ్యక్షులు నిఖిల్ మరియు జెఎసి వాలంటీర్స్ తదితరులు మరియు ఇతర జెఎసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భారత నిర్మాణంలో యువతే కీలక శక్తి

వరదయ్యపాలెం, జనవరి 6, ప్రభాతవార్త దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా యువతలో ఆలోచనా విధానం మారాలని, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి అన్న భావనతో సీసీఆర్ ముందుకు సాగుతోందని డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు పేర్కొన్నారు. అవినీతి రహిత భారత నిర్మాణమే సీసీఆర్ ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువతను చైతన్యవంతులను చేయడం అత్యవసరమని సంస్థ భావిస్తోంది. అందులో భాగంగా వరదయ్యపాలెంలో వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ రఘుపతి మాట్లాడుతూ అవినీతి, పౌర హక్కులు, బాధ్యతాయుతమైన పౌరుల పాత్ర వంటి అంశాలపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం ప్రశంసనీయమైన విషయం. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు సీసీఆర్ తరఫున పథకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పదోన్నతిపై వెళుతున్న ప్రిన్సిపాల్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్ రాష్ట్ర ప్రతినిధి మక్షుద్, అధ్యాపకులు కే రాధమ్మ, ఎన్ ఎస్ ఎస్ పిఓ విఎన్ రవి, సిహెచ్ రమాదేవి, శాంతకుమారి, పకృద్దీన్ బాబా, ముని దమయంతి, హేమని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గుత్తా మునిరత్నం జయంతి వేడుకలు...

రేణిగుంట జనవరి 6 ప్రభాతవార్త. రాస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, రైతు బాంధవుడు, గాంధీయవాది కీర్తిశేషులు పద్మశ్రీ గుప్త మునిరత్నం 90వ జయంతి ఉత్సవాలు రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నందు మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా మునిరత్నం చిత్రపటానికి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1981 వ సంవత్సరం నందు రాష్ట్రీయ సేవా సమితిని పేద బలహీన బడుగు వర్గాల సంక్షేమం కోసం స్థాపించారని శ్రీనివాస్ తెలిపారు. 1991 సంవత్సరం కరకంబాడి నందు కృషి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించి రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల సంక్షేమం కోసం బాలాజీ బాల వికాస్ పనిచేస్తోంది... రమేష్ రెడ్డి.

రేణిగుంట, జనవరి 6 ప్రభాతవార్త రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ ఇందిరానగర్ నందు రాస్ చైల్డ్ ఫండ్ సంస్థ బాలాజీ బాల వికాస్ బాలల సంక్షేమం కోసం పనిచేస్తుందని ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం ఇందిరానగర్ రాస్ కార్యాలయంలో మంగళవారం గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీ త్రైమాసిక సమావే శము డిసిపిఓ శివశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన శిశువు మొదలు 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల సంరక్షణ కోసం బాలల సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డిసిపియు కౌన్సిలర్ కల్పన, రాస్ కోఆర్డినేటర్ భార్గవి, వి ఎల్ సి పి సి సభ్యులు, రాస్ సిబ్బంది పాల్గొన్నారు...

9,10 తేదీలలో మార్షల్ ఆర్ట్స్ వర్క్ షాపు

తిరుపతి క్రీడ, జనవరి 6, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ వారి ఆదేశాల మేరకు టూరిజం అథారిటీ అవాక్కై అమరావతి పెస్టివల్ ఆఫ్ సినిమా, కల్చర్, లిటరేచర్ విభాగాలలో, మార్షల్ ఆర్ట్స్ వర్క్‌షాపు భవాని ఐలాండ్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎన్. శశిధర్ తెలిపారు. ఇందులో భాగంగా కరాటే, టేక్ వాండో, జూడో, ఉషు, కుంగ్ ఫూలో మార్షలో ఆర్ట్స్ అంశాలలో జనవరి 9,10వ తేదీలలో వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పైన తెలిపిన తేదీలలో భవాని ఐలాండ్‌లో పాల్గొనాలన్నారు.

తిరుపతి డివిజన్

పంచాయతీ అభివృద్ధిలో సచివాలయ అధికారులు భాగస్వామ్యం కావాలి

-గ్రామసభలో వెంకటపతి నగర్ సర్పంచ్ చిన్ని యాదవ్

తిరుపతిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ అభివృద్ధిలో గ్రామ సచివాలయ అధికారులు భాగస్వామ్యం కావాలని వెంకటపతినగర్ గ్రామ సర్పంచ్ వై.చిన్ని యాదవ్ అన్నారు. మంగళవారం తిరుపతిరూరల్ మండలం వెంకటపతినగర్ గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంజనీరింగ్ అసిస్టెంట్, సోషల్ వెల్ఫేర్ సిబ్బంది, ఇతర అధికారులు ప్రజలకు అందుబాటులో లేరనే గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. పంచాయతీ అభివృద్ధి సజావుగా కొనసాగాలంటే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. గ్రామసభలో పలు ముఖ్యమైన అంశాలను చర్చించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పని దినాలను 100రోజుల నుంచి 125రోజులకు ప్రభుత్వం పెంచడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యధర్శి లోకేష్, పీల్డ్ అసిస్టెంట్ చంద్రమోహన్, బిల్ కలెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు పరికరాల పంపిణీ

పుత్తూరు రూరల్, జనవరి 6 ప్రభాతవార్త: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుత్తూరు రూరల్ మండలం తడుకు పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు మంగళవారం అవసరమైన పరికరాలను పంపిణీ చేశారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆలోచనలు, మార్గదర్శకత్వానికి అనుగుణంగా ఈ కార్యక్రమాన్నినిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు షూస్, గ్లోవ్స్, మాస్కులు, శానిటైజర్లు ఉపకరణాలు డిప్యూటీ ఎంపీడీవో దే

కొమ్మినేనిపల్లిలో 'మీభూమి-మీహక్కు'

సూళ్లూరుపేట, జనవరి 6 ప్రభాతవార్త: మండలంలోని ఆబాక పంచాయతీ కొమ్మినేనిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'మీభూమి-మీహక్కు' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హాజరై పట్టాదారు పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో లాగా జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మలు పాస్‌పుస్తకాలపై వేసుకోకుండా కేవలం ప్రభుత్వ రాజముద్రనే ముద్రించి పార్టీలకు అతీతంగా 'మీభూమి-మీహక్కు' పాస్ పుస్తకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, టిడిపి నేతలు పాకం వెంకటసుబ్బయ్య, పి.చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు

తడ, జనవరి 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతులు, ఉద్యోగులు, కార్మిక వర్గాలు కూటమి ప్రభుత్వ చర్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, మంగళవారం తడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా 18 నెలల తర్వాత కూడా ఏపీపీఎస్సీ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదని, నిరుద్యోగులకు స్పష్టమైన తేది, వివరాలు తెలియకపోవడం వల్ల గందరగోళం, అసంతృప్తి పెరిగిందని స్పష్టం చేశారు.

పేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం

నాయుడుపేట, జనవరి 6, ప్రభాతవార్త: వ్యవసాయ మార్కెట్ కమిటీ 26వ సమావేశం నాయుడుపేట మార్కెట్‌యాడ్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో 2025వ సంవత్సరం నవంబర్ మరియు డిసెంబర్ నెలల్లో మార్కెట్ కమిటీ యొక్క ఆదాయం మరియు వ్యయములు గురించి సెక్రటరీ ప్రసాద్ రెడ్డి కమిటీ సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు. నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనులు గురించి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కమిటీ సభ్యులకు వివరించారు. అదే విదంగా ఈ ఆర్థిక సంవత్సరం ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్‌కి నిర్దేశించిన ఆదాయ లక్ష్యాన్ని చేరుకునేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని ఉయ్యాల ప్రవీణ్ కోరారు. వ్యవసాయ మార్కెట్ ఆదాయంలో ఉంటే రైతులకి అన్ని విధాలుగా మనం పూర్తిస్థాయిలో సహకరించవచ్చని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కిల్లారి గోపి, ఇతర డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

మూడుసార్లు ప్రజలు గెలిపించిన ఎమ్మెల్యే చేసింది శూన్యం

వెంకటగిరి, జనవరి 6 ప్రభాతవార్త: ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణను మూడుసార్లు ప్రజలు గెలిపిం చాలని ఆయన నియోజకవర్గానికి చేసింది శూన్యమని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. 2005 జనవరి ఆరవ తేదీన వెంకటగిరిని మా అమ్మ రాజ్యలక్ష్మి మున్సిపాలిటీగా చేసిందని తెలిపారు. అప్పట్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును కూడా మున్సిపాలిటీకి తీసుకొచ్చామని చెప్పారు. 11 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా ఆయన ఏం చేశారో చెప్పాలని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో ఏమి పరిష్కరించారు చెప్పాలన్నారు. గూడూరు వెంకటగిరి రోడ్డు దారుణంగా ఉందని ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న దాన్ని ఎందుకు పూర్తి చేయించలేదని తెలిపారు. వెంకటగిరిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని తాను జిల్లా అధికారులను కోరితే మీరు చెప్పాల్సిన అవసరం లేదు నాకు అన్ని తెలుసు అని ఎమ్మెల్యే అప్పట్లో చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు హరికృష్ణ, కౌన్సిలర్లు పూజారి లక్ష్మి, ధనియాలు రాధా, శ్రీనివాసులు, నాయకులు ప్రసాద్ రెడ్డి, బండి రమేష్ రెడ్డి, దశరథ రామ్ రెడ్డి సిపిఎల్ నరసింహారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ సాధనకు ఆర్టీసీ కార్మికుల ధర్నా

వెంకటగిరి, జనవరి 6 ప్రభాతవార్త: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జోనల్ కమిటి పిలుపు మేరకు తిరుపతి, కడప జిల్లా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు, జోనల్ సెక్రటరీ కడప జోనల్ మేనేజర్‌కి సమర్పించిన మెమొ రాండం లోని సమస్యలు పరిష్కారం కొరకు రొండు రోజులు ఆందోళన చేయాలని కార్మికులు నిర్ణయించారు. మొదటి రోజు డిపో ఎదుట వెంకటగిరి డిపో వైస్ ప్రెసిడెంట్ కె.ఆర్.బాబు, డిపో అసిస్టెంట్ సెక్రటరీ జి.సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేసించి డిపో సెక్రటరీ కె.వి.రత్నం మాట్లాడుతూ మేనేజ్మెంట్ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమం నందు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ఉద్యోగులు

వెంకటగిరి, జనవరి 6 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ పిలుపు మేరకు వెంకటగిరి పట్టణం కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. వెంకట గిరి, లాలాపేట, యాతలూరు, లింగసముద్రం, ఆల్తూరుపాడు, మోపూరు, గొల్లపల్లి, మాధవ య్య పాలెం, దగ్గోలు, దక్కిలి, యాచవారం, నిడిగల్లు, బైరవరం, కుందాం, మోపూరు పిఎస్‌సిఎస్ వారు యొక్క డిమాండ్స్ పై రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటగిరి. బ్రాంచి మేనేజర్ మరియు బ్యాంకు సిబ్బంది మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా సహకార సంఘాల నెల్లూరు జిల్లా ఉద్యోగుల యూనియన్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ జీ.ఓ.నెం.36 వెంటనే అమలుపరిచి, 2019, 2024 తాలుకు పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేసి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలి. అనేక సంఘాలలో ఉద్యోగుల జీతాలను డ్యూటు పద్దుల నందు ఉంచడం జరిగింది. ఉద్యోగుల డ్యూటు పద్దులను రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో జి. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ, ఎన్. ప్రతాప్ జిల్లా ఆర్గనైజర్, బ్రాంచ్ ఆర్గనైజర్ సిద్దేశ్ యాదవ్, 15 సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నేత రంగనాథం మృతి పార్టీకి తీరని లోటు

బాలాయపల్లి, జనవరి 6 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు కాసారం రంగనాథం మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. ఇటీవల రంగనాథంతో గాజులపల్లి గ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వైకాపా నాయకులు కళ్యాణ్ రెడ్డి ఉన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

-ముఖ్యమంత్రితో విజ్ఞప్తిచేసిన ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

విజయపురం, జనవరి 6 ప్రభాతవార్త: విజయపురం మండలంలోని కోసల నగరం ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమలు ఏర్పాటుకు సంబంధించి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని ఏపీ సీఎం చంద్రబాబును నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చెన్నైలోని అంబత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రతినిధులతో అమరావతి సెక్రటేరియట్ పరిశ్రమల శాఖ సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్‌తో కలసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, పరిశ్రమల ఏర్పాటుకు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసి త్వరితగతిన పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన చర్యలపై చర్చించారు. ప్రస్తుతం ముద్దుకృష్ణమ నాయుడు కుమారుడు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చొరవ తీసుకుని పరిశ్రమల స్థాపనకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసేందుకు అటుప్రభుత్వం తోను ఇటు సంబంధిత అధికారులతోను, చెన్నైలోని అంబత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రతినిధులతోను సంప్రదిస్తున్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో దేవాదాయశాఖ మంత్రి

శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో మంగళవారం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణ రెడ్డి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.మారిషస్ ప్రధాని కి రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం చెప్పటానికి వెళుతూ వాయులింగేశ్వరుని దర్శించుకోవటానికి వచ్చారు.ఆయన ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఇఓ డి.బాపిరెడ్డి స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయన కొంత సేపు అధికారులతో శివరాత్రి ఏర్పాట్లకు సంబంధించి సమీక్షించారు.ఆయనకు స్వాగతం చెప్పిన వారిలో దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్,తిరుపతి ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్‌డెప్యూటి ఇఓ ఎన్ ఆర్‌కృష్ణారెడ్డి, ఎఇఓ మోహన్,విద్యాసాగర్‌రెడ్డిలు పూర్ణకుంభంతో వేదపండితుల వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అలాగే ట్రస్టుబోర్డు చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, గోపినాథ్, సిహెచ్ శైలజ ఉన్నారు. ఏర్పాట్లను ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ప్రోటోకాల్ ఎఇఓ మోహన్,పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, ఎపిఆర్ రవి తదితరులు పర్యవేక్షించారు.

సమన్వయ లోపం..ఫ్లెమింగోకు శాపం

- నామమాత్రంగా నేతల భాగస్వామ్యం - పత్తాలేని వన్యప్రాణి విభాగం

పిచ్చిమొక్కలతో నిండిన జూనియర్ కాలేజి మైదానం

సూళ్లూరుపేట, జనవరి 6 ప్రభాతవార్త: సూళ్లూరుపేట కేంద్రంగా ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ హడావిడి ఏమాత్రం కనిపించడం లేదు. పండుగకు నాలుగురోజులే ఉన్నప్పటికీ కేవలం ఆహ్వానం పలుకుతూ విద్యార్థుల ర్యాలీలో సరిపెట్టుకున్నారు. ఏర్పాట్లు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి. గతంలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించినప్పుడు అధికార పార్టీ నేతల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేది. ప్రస్తుతం అదెక్కడా కనిపించడం లేదు. పండుగలో ప్రధాన భూమిక వహించే వన్యప్రాణి విభాగం వారు అటకానితిప్ప, నేలపట్టు పక్షుల కేంద్రాల వద్ద సందర్శకుల కోసం ఏదో తప్పదన్నట్లు ఏర్పాట్లు చేస్తూ సరిపెట్టుకుంటున్నారు. కనీసం ఫెస్టివల్‌పై ప్రచారం చేయడం, మీడియాకు పక్షుల గురించి సమగ్ర వివరాలు అందించడం వంటి పనులకు స్వస్తి పలికారు. కేవలం వీరు ఈ ప్రాంతాలకే పరిమితమై పనులు చేసుకుంటున్నారు. ఇదిలావుంటే పట్టణంలో పండుగ సాకుతో చేసే అభివృద్ధి పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. కనీసం ప్రధాన వేదిక అయిన కాలేజి మైదానంలో పిచ్చి మొక్కలను సైతం తొలగించలేదు. కాలేజి ప్రాంగణానికి సున్నం వేయడం, ఇతర పక్షుల బొమ్మలు చిత్రీకరించడం వంటి పనులు ఇంతవరకు జరగలేదు. పట్టణంలోని హోలీక్రాస్ జంక్షన్ నుంచి అయ్యప్పగుడి వరకు ఆర్‌అండ్‌బి రోడ్డు దుస్థితిలో ఉన్న గుంటలపై చిన్నపాటి మరమ్మతులు చేసి సరిపెట్టారు. గత ఏడాది ఫ్లెమింగో ఫెస్టివల్ పనులు చేసిన వారికి బిల్లులు రాకపోవడంతో తిరిగి పనులు చేసేందుకు ఎవరూ ధైర్యంగా ముందుకు రావడం లేదు. హోలీక్రాస్ జంక్షన్ నుంచి అయ్యప్పగుడి వరకు ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజి తుతుమంత్రంగా క్లీన్ చేస్తున్నారే గాని శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం లేదు. గత ఏడాది ఫ్లెమింగో ఫెస్టివల్ సమీక్ష సమావేశం నిర్వహించిన్పుడు రోడ్డుకు ఇరువైపులా కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించి కాలువలను శుభ్రం చేసి నూతన శోభ తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సూచించారు. కానీ, అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ పని కార్యరూపం దాల్చలేదు. స్థానిక అధికారులు చూసీచూడ నట్లుగా వ్యవహరిస్తుండటంతో ఈ ఆక్రమణలు మరింత ఎక్కువయ్యాయి. ఫ్లెమింగో ఫెస్టివల్ రెండురోజులు పండుగ కాకుండా పట్టణాభివృద్ధికి సహకరించే పండుగగా భావించాలని నేతలు, అధికారులు గుర్తుంచుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హిందూ సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లుల పోటీలు

వాకాడు, జనవరి 6 ప్రభాతవార్త: హిందూ సాంప్రదాయాలకు ప్రతీకగా రంగ వల్లులు నిలుస్తాయని, వాకాడు మండల వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్. కొడవలూరు దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వాకాడు దళితవాడ లోని శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత, స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ పర్యవేక్షణలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. అనంతరం న్యాయ నిర్ణేత ఉషశ్రీతో కలసి కొడవలూరు దామోదర్‌రెడ్డి, ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ముప్పవరపు, విజయలక్ష్మి, మహిళలు వేసిన రంగవల్లులను పరిశీలించి వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు మహిళలను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన రంగవల్లులలో గెలుపొందిన విజేతలకు కొడవలూరు దామోదర్ రెడ్డి ఎంవి రావు, ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా, మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, న్యాయ నిర్ణేత ఉషశ్రీ, ముగ్గుల పోటీలను పర్యవేక్షించిన వారిలో శ్రీ శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారి మఠం నిర్వాహకులు సభ్యులు కొండయ్య ఆధ్వర్యంలో విజేతలకు బహుమతి పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రథమ బహుమతిని సాయి ధరణి, ద్వితీయ బహుమతిని సురేఖ, తృతీయ బహుమతిని అనూష మరియు కన్సోలేషన్ బహుమతుల కింద ఐదు మందికి, ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు అందించిన బహుమతులను విజయతలకు, ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు అందజేశారు.

పుస్తకాలపై ఫోటోలు ముద్రించడం దారుణం :ఎమ్మెల్యే

వెంకటగిరి, జనవరి 6 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వం అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఫోటోను పట్టాదార్ పాస్ పుస్తకాలుపై ముద్రించి రైతులకు ఇవ్వడం విచారకరమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలం లోని జంగాలపల్లి గ్రామంలో రాజముద్రలతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. జగన్మోహన్‌రెడ్డి తాత రాజారెడ్డి, ఆయన నాయన రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన భూములు మాదిరి ఆయన ఫోటో వేసుకోవడం దారుణమన్నారు. నిజానిక గత ప్రభుత్వంలో ఇచ్చిన పడ్డదారు పాస్ పుస్తకాలపై రైతులకు రుణాలు కూడా ఇచ్చేవారు కాదని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలుపై క్యూఆర్ కోడ్ ఉందని భూముల వివరాలు అందులో వస్తాయని తెలిపారు. గత ప్రభుత్వ రైతులను విస్మరించినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం సర్వనాశనం చేసినట్లు తెలిపారు. ఎంపీపీ తనుజ రెడ్డి మాట్లాడుతూ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి, వెంకట ముని, బాబు నాయుడు, టిడిపి నేత ముద్దా మురళి, తహసిల్దార్ నరసింహారావు, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు...మద్దతు ధర

సిబ్బందికి బోనస్ కానుక-మహాజన సభలో ప్రకటన
-పరిపాలన పట్ల నాయకుల ప్రసంశలు

శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త: నియోజకవర్గంలో పాడి రైతులను ఆదుకొనుటకు కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులివ్వటానికి సిద్దంగా ఉందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పాలకోవాకు ఎనలేని ఆదరణ గుర్తింపు ఉందని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ అన్నారు. మంగళవారం శివాని కళ్యాణ మండపంలో చైర్మెన్ మునగాల మధుసూధన నాయుడు (చిట్టి) అధ్యక్షతన జరిగిన సర్వజన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది సంక్రాంతి కానుకగా పాడి రైతులకు డివెండెంట్లు,పని చేస్తున్న కార్మికులకు బోనస్‌ను అందిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే మద్దతు ధరను ఈ నెల 16 నుంచి ఆవుపాలు లీటర్‌కు రూ.3లు, గెదెపాలకు లీటర్‌కు రూ.5లు పెంచుతు న్నట్లు హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. కాగా అమ్మకం ధరలు కూడా స్వల్పంగా పెంచకతప్పటం లేదన్నారు. ఈనెల 16నుంచి అవుపాలు లీటర్ రూ.40లు, పాలకోవ ధరను కిలో రూ.380లకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయటానికి తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కేంద్రం నుంచి నిధులు తెచ్చి ంరెండవ యూనిట్‌ను ఐస్‌క్రీం తయారు చేసే యూనిట్‌ను ఏర్పాటు చేసారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మహిళా రైతులను ప్రోత్సహించి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనుటకు విదేశీ ఆవులను కొనుగోలుకు ప్రత్యేక నిధులు ,రుణాలు మంజూరు చేయించామన్నారు.నేడు ఈ డిపోకు 9వేల లీటర్ల పాలు వస్తుందన్నారు.అంతేకాక ఏడాది పాటు పాలు సరఫరా చేసిన రైతులకు లీటర్‌కు రూ.3లు చొప్పున రూ.66,54,029లు రైతులకు అందించారు. అలాగే మొదటి మూడు నెలలకు గానురూ.15,46,995లు డివిడెంట్లను అందించారు. కాగా ఉద్యోగులకు రెండు సంవత్సరాలకు సంబంధి ంచిన రెండు బోనస్‌లను ఒకే సారి చెల్లించటం అభినందనీయం అన్నారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ పాలసొసైటి అభివృద్ధికి బొజ్జల కుటుంబం ఎంతో కృషి చేసిందన్నారు.నేడు యువ నాయకుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి నిత్యం పాడి రైతుల ప్రగతికి అవసరమైన పథకాలు ప్రభుత్వం నుంచి రావాల్సిన వెసుల బాట్లను సాధించుటకు నిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఇక్కడి పాలకోవాకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందన్నారు. పాలకోవాను ఎంతో ఇష్టంగా ఎన్‌టిరామారావు తినేవారన్నారు.ఈ సమావేశంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు,జడ్‌పిటిసి వెంకటసుబ్బారెడ్డి, కామేష్‌యాదవ్, కమిటి సభ్యులు హరినాథ్‌రెడ్డి, రామయ్య, రామమూర్తి, మునిచంద్రారెడ్డి, దామోదర్‌రెడ్డి,మంగమ్మ,రమణిలు హాజరయ్యారు. వార్షిక నివేదికలను అందించారు.ఈ సందర్భంగా చెక్కులను శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అందించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పాడి రైతులు భారీ ఎత్తున అందించారు.

పక్కాగా గర్భిణీ స్త్రీల నమోదు: కలెక్టర్

చిత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త: ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీల నమోదు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్యాధి కారులను ఆదేశిం చారు. కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన వైద్యాధికారులతో జిల్లాలో జరిగిన మాతృ మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మాతా, శిశు సంరక్షణలో భాగంగా మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలోని ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఆర్‌సిహెచ్ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు, వారికి ఇవ్వాల్సిన సేవలు కచ్చితత్వంతో పూర్తి స్థాయిలో అందిస్తే మాతా శిశు మరణాలు వుండవన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, డిప్యుటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ లత, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ అనూష, డాక్టర్ ఆయేషా, డాక్టర్ ప్రశాంతి, అధికారులు వెంకటేశ్వరీ, రోజారాణి, మోహన్‌బాబు, కిరణ్‌కుమార్, సంబంధిత ఎఎన్ఎంలు, ఆశాలు, అధికారులు పాల్గొన్నారు.

సంజీవనితో కుటుంబ ఆరోగ్య పరిరక్షణ : డిఎంహెచ్ఓ

చౌడేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త: టాటా వారితోపాటు ప్రభుత్వం చేపడుతున్న ఈ సంజీవని కార్యక్రమంతో కుటుంబ సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ వుంటుందని జిల్లా వైద్యాధికారిణి సుధారాణి అన్నారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అభా ఐడితో ఈసంజీవనీలో భాగస్వామ్యం చేసుకొంటే రోగి యొక్క వివరాలు నమోదు చేయబడుతాయ న్నారు. అతని యొక్క పూర్తి డేటా అందులో పొంద పరచివు ంటుందన్నారు. సాధారణంగా రోగికి వైద్య సేవలందించి పంపుతారనీ, అయితే సంజీవనిలో నమోదు చేయిస్తే అతని యొక్క తర్వాత స్థితిగతులపై సైతం విచారణ వుంటుం దన్నారు. ప్రభుత్వం చిత్తూరు జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొందనీ, ఒకవేళ పుంగనూరు అన్నమయ్య లోకి వెళ్ళినప్పటికీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. వైద్యాధికారులు మోనా, నవీన్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంకల్ప సిద్ధి వినాయక ఆలయంలో...ప్రత్యేక పూజలు

తిరుపతి,జనవరి 6ప్రభాతవార్త: తిరుపతి వినాయక సాగర్ లో వెలసిన శ్రీ సంకల్ప సిద్ధి వినాయక స్వామి ఆలయంలో మంగళవారం సంకటహర చతుర్థి పూజలు శాస్త్రోక్తకంగా జరిగాయి. సంకట హర చతుర్థి అనేది ప్రతి నెలలో కృష్ణ పక్షంలో (పౌర్ణమి తర్వాత) వచ్చే నాలుగో రోజున జరుపుకునే వినాయకుడి పండుగ. ఈ రోజున ఉపవాసం ఉండి, గణేశుడిని పూజించడం వల్ల కష్టాలు తొలగిపో తాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితుడు సురేష్ స్వామి, ఆలయ ధర్మకర్త కొండే చెంగారెడ్డి, సభ్యులు గుండాల గోపీనాథ్, నాదమున రెడ్డి,సుధాకర్ ఆచారి తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, అన్నారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ప్ర